# ఎక్టో లైఫ్ - ఓ ఆలోచన








## ఇంక్యుబేటర్

పూర్తిగా ఎదగని పిల్లల్ని కొంతకాలం బయటే ఉంచవచ్చు అనే ఆలోచన, కృత్రిమ గర్భధారణలో కీలకం. ఆ ప్రయత్నమే ఇంక్యుబేటర్‌కి దారితీసింది. నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు అమ్మ ఒడి వెచ్చదనాన్నీ, ప్రాణవాయువునూ, తేమనూ, ఆహారాన్నీ అందించే ఈ ఇంక్యుబేటర్లు నూరేండ్ల క్రితం నుంచే అందుబాటులోకి వచ్చాయి. తొలి రోజులలో కిరోసిన్ దీపాలను పక్కన పెట్టి, ఆ వేడిని అందించేవారు. ఆ మాటకు వస్తే గదిలో కాస్త వేడి చూపిస్తే, కోడి పొదగాల్సిన అవసరం లేకుండానే పిల్లలు పుడతాయనే ఆలోచనతో వేల ఏండ్ల క్రితమే ఇంక్యుబేటర్లను పోలిన వాతావరణాన్ని సృష్టించాయి కొన్ని నాగరికతలు. ప్రతి జీవీ ఓ నిర్దిష్టమైన ఉష్ణోగ్రత దగ్గర చురుగ్గా ఉంటుందని తెలిసిపోవడంతో పౌల్ట్రీల నుంచి టీకాల తయారీ వరకు దీన్ని వాడుతున్నారు.

గాయపడింది. 50 ఏండ్ల వయసులో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. తన జీవితం ఆధారంగా రూపొందిన 'ఏక్ డాక్టర్ కీ మౌత్' చూసి తీరాల్సిన చిత్రం. ఈర్ష్యాద్వేషాలు, తాత్కాలిక రాజకీయాలు దేశానికి ఎంత చేటు చేస్తాయో హెచ్చరించే కథ ఇది. అయితే సుభాష్ లాంటి వారి స్ఫూర్తితో... పూర్తిస్థాయి కృత్రిమ గర్భాన్ని సృష్టించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి.

### ఏం జరగబోతున్నది?

ఫలదీకరణం చెందిన అండాన్ని తల్లి కడుపులోనో లేదా మరో మహిళ కడుపులోనో (సరోగసీ) ప్రవేశపెట్టడమే ఇంతవరకూ జరిగింది. EXTEND లాంటి పరికరాలతో సగం నెలలు బయటే ఉండే వెసులుబాటూ మొదలవబోతున్నది. కానీ పిండాన్ని పూర్తిగా ఒక పెట్టెలో ఎదిగేలా చేయడం ఇంకా ఆలోచన దశలోనే ఉంది. దాన్ని సాధించాలంటే చాలా నిబంధనలను దాటాలి. నైతికంగా తలెత్తే ప్రశ్నలకు, చట్టపరంగా ఎదురయ్యే సవాళ్లకు జవాబు చెప్పాలి. కుటుంబ నియంత్రణ నుంచీ క్లోనింగ్ వరకు సంతానోత్పత్తికి చెందిన ఏ అంశానికైనా ఇలాంటి పరిమితులు ఉండి తీరతాయి. ఒకవేళ వాటిని దాటితే ఆ ప్రక్రియ ఎలా ఉండబోతున్నది?

- ఇందుకోసం తల్లి నుంచి ఆరోగ్యకరమైన అండాన్ని, తండ్రి నుంచి బలమైన వీర్యకణాలను సేకరిస్తారు. వాటిని ఫలదీకరించిన తర్వాత తల్లి గర్భాన్ని పోలిన ఓ తొట్టిలో ఉంచుతారు. అందులోని ఉమ్మనీరు (Amniotic fluid) లాంటి రసాయనంలో అది తేలుతూ ఉంటుంది. ఈ దశలో జన్యువులను కూడా సరిదిద్దుకోవచ్చు. బిడ్డ కళ్ల రంగు నుంచి మేధస్సు వరకు ప్రభావితం చేసే కొన్ని జన్యువుల తీరునే మార్చేయవచ్చు. అలా వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులనూ నివారించవచ్చు.
- తొట్టిలో ఉండే ఉమ్మ నీటిది కీలక పాత్ర. బిడ్డ మీద దాని ఒత్తిడి ఎక్కువ తక్కువలు కాకూడదు. బిడ్డ